# నాకు నీ నవ్వే కావాలి..

## మంత్రవాది మహేశ్వర్

పవిత్రే కదూ-

ఆ ముందు వరుసలో, రోజ్ కలర్ శారీలో అవును

ఎంత మారి పోయింది

మళ్ళీ ముఖంలో ఆ ఆనందం అదీ కనిపిస్తుందా అని కుమిలిపోయాను అసలు బ్రతుకు మీదే విరక్తి భావం కలిగినట్లుండే పవిత్రేనా అన్న అనుమానం కలుగుతోంది

పదేళ్ళయిందేమో పవిత్రను చూసి

గతంలోకి పరుగు తీసింది మనసు

* * * * *

నేను క్రొత్తగా ఆ ఆఫీసులో చేరాను చేరిన ఓ నాలుగు మాసాలకి పరిచయమైంది పవిత్ర

పవిత్ర చాలా చక్కగా మాట్లాడుతుంది మనస్ఫూర్తిగా నవ్వుతుంది

ఆమెతో మాట్లాడుతుంటే సమయం ఎంతైందో తెలియదు

పవిత్ర అంటే ఎందుకో విపరీతమైన అభిమానం 'ఆమెను చూడకపోతే –' అన్న ఆలోచనే అతి భయంకరంగా అనిపించేది

నేను మద్రాసు నుంచి హైదరాబాదు వెళ్ళాలన్న రోజున మహా చిరాకనిపించింది ఆ వాతావరణం ఎలా వుంటుందో, మనుషులు ఎలాంటి వాళ్ళో – కానీ, పవిత్ర పరిచయం అన్నింటినీ మరపించింది పవిత్ర వాళ్ళ వాళ్ళుండేది విజయవాడలో ఉద్యోగనిమిత్తం తనొక్కర్తే చిక్కడపల్లిలో వుంటోంది

నేనుండేది ఆదర్శనగర్‌లో

ఆఫీసులో కలిసి పన్చేసే సమయం చాలదన్నట్లు సాయంకాలాలు కూడా కలిసి తిరిగే వాళ్ళం

ఒక రోజు బిర్లామందిర్

మరో రోజు ఇందిరాపార్క్

ఎప్పుడైనా ఎవరికైనా మాలో ఊరికెళ్ళాల్సి వస్తే మహానరకంగా అనిపించేది ఇద్దరికీ ప్రయాణం అయిష్టమే

కొన్ని తప్పనిసరి పరిస్థితు లేర్పడేవి అటువంటి సమయాల్లో ఒకటి రెండు రోజులు మా యిద్దరి మధ్యా మౌనం రాజ్యమేలేది

ఆ రోజు ఇంకా గుర్తుంది

బిర్లామందిర్ ప్రక్కనే చిన్న పూదోట

కర్చీప్ తీస్తుంటే పర్స్ క్రింద పడింది పవిత్ర తీసేసుకుంది

ఇందులో ఎంత డబ్బుందో అదంతా నాదే

ఒకే తీసేసుకో ఈ ముక్క ముందు తెలిస్తే బ్యాంకులో వున్న అయిదొందలూ ఇందులోనే పెట్టేవాడినే

'గొప్పే ఏమిటిది' అందులో మద్రాస్ కోరమండల్‌కి బుక్ చేసిన రిజర్వేషన్ టిక్కెట్టు చూసేసింది

నేను కాస్త ఖంగు తిన్నాను

ఎల్లుండి ప్రయాణ మన్న మాట' మూతి ముడిచింది

పవిత్రా ప్లీజ్ నన్ను క్షమించవూ ఇంటికెళ్ళి సంవత్సరం దాటింది అమ్మకు కూడా ఒంట్లో బావుండలేదట

రిజర్వేషన్ చేయించుకునే ముందు చెబితే ఏం వెళ్ళద్దంటానా"

నువ్వు అంటావని కాదు పవిత్రా ఈ ఫేసు అప్పట్నుంచీ చూసే ధైర్యం లేక"

అంటే నాముందు దాపరికం అన్నమాట"

కాదు పవిత్రా– – నిన్ను బాధ పెట్టడం నాకిష్టం లేక

'మళ్ళీ వెంటనే వచ్చేస్తారు కదూ

పిచ్చి దానా నాకు మాత్రం అక్కడ తోస్తుందా'

కాసేపు పవిత్ర మౌనంగా వుండి పోయింది

ఏం మాట్లాడవు

ఏం తీసుకు రమ్మంటావు అక్కడ్నుంచి'

'మీరు తొందరగా వస్తే చాలు " – కళ్ళ నుంచి నీటిబొట్లు రాలిపడ్డాయి

ఛీ ఏమిటది ఆ కన్నీళ్ళేమిటి ఇంకా రెండు రోజులు ఇక్కడే వుంటాను"

మీరు మద్రాసు వెళ్ళాక నన్ను మర్చిపోతారు మీ మగాళ్ళంతా'

ఛ ఏమిటది పవిత్రా–

ఆ మరుసటి రోజు పవిత్ర మాట్లాడనే లేదు ఆఫీసుపని కూడా సీరియస్‌గా తలవంచుకుని చేసుకుంది నేను వుండని వారం రోజులు అడ్జస్ట్ కావడానికి అది ప్రయత్నమంది – తరువాత

ఏమిటో పవిత్రది చాలా సున్నితమైన మనసు

పవిత్రను చూడలేక పోతే వుండలేను' – అన్న భావం ఎప్పుడైతే కలిగిందో–' ఆమెను శాశ్వతంగా నా దానిగా చేసుకుంటే అన్న ఆలోచన కూడా అప్పుడే వచ్చింది

ఆ రోజున అదే మాట అనేసరికి తనేం చెప్పలేక పోయింది

మీ ఇష్టం అంది

పవిత్ర మనసు నాకు బాగా తెలుసు – అయితే ఇంట్లో వాళ్ళను ఒప్పిస్తాను ఎలాగో వెడుతున్నాను కదా–

మద్రాసు వెళ్ళడం – ఇంట్లో పరిస్థితిని వివరించడం జరిగిపోయింది.

ఇంట్లో వాళ్ళు ఒప్పుకోలేదు–

ఒప్పుకుంటారన్న నమ్మకంతో పవిత్రతో ఆ మాటన్నాను

నేను కొంచెం ఎదిరించినట్లు మాట్లాడాను

ఇంట్లో ఆ క్షణం వరకూ నేనెంత మంచి వాడినో అనుకూలంగా మాట్లాడేంత వరకే అభిమానాలు అనిపించింది

అయినప్పటికీ పవిత్ర గురించి చెప్పాను

కులం వేరన్నారు ... పెళ్ళి కెదిగిన చెల్లాయి గురించి ఆలోచించావా అనడిగారు

పవిత్ర లేకపోతే నేను బ్రతకలేను అన్నాను

పిచ్చి వేషాలు వేయద్దన్నారు

నేను మరికాస్త పట్టుదల చూపించాను

అమ్మ ఏడ్చింది భోజనం మానేసింది

ఆ రోజు తిరిగి తిరిగి నేను ఇల్లు చేరేసరికి తెలిసింది

అమ్మ కిరసనాయిలు పోసుకుని ఏదో అఘాయిత్యం చేయబోయిందని

నాన్నకి బి పి పెరిగి పోయింది పెరాలసిస్‌లో పెట్టే ప్రమాదముందని డాక్టర్ గారు చెప్పారు

నాకు దిక్కు తోచలేదు

ఇంట్లో ఎదిరించలేని పరిస్థితి

పవిత్రకు ముఖమెలా చూపించను? తను నా గురించి ఏమనుకుంటుంది ఆ విషయం తరువాత అసలు తను లేని నేను ఊహకందడం లేదు ఏ తప్పూ చేయక పోయినా మానసికంగా ఒకటయ్యాం

రాత్రంతా కుళ్ళి కుళ్ళి ఏడ్చాను

ప్రయాణం రోజు–

అమ్మ పదేపదే అదే మాట – నువ్వు తొందరపడి నిర్ణయం తీసుకుంటే చాలా దారుణమైన పరిణామాలను ఎదుర్కో వలసి వుంటుందని– '

* * * * *

రాగానే పవిత్ర ఆనందంతో పలకరించింది

మావాళ్ళ బాగోగులు అడిగింది

తను అడుగుతోందన్న మాటే గానీ నా కళ్ళ నుంచి బొట బొటా నీళ్ళు

చి చి ఏమిటిది శ్రావణ్ మగ పిల్లలిక్కడన్నా ఏడుస్తారా'

నాకు మాట రావటం లేదు–

తనే అర్థం చేసుకుంది కొంత వరకూ – ఆ తరువాత నేను చెప్పాను

నా ముందు తను తట్టుకున్నట్టు నటించిందని తెలుసు నా కోసమే ఆ నిగ్రహం ప్రదర్శిస్తోందనీ తెలుసు

కానీ –

ఇంటి దగ్గర ఎంత విలవిలలాడిందో మర్నాడు ఉదయం ఆఫీసుకు రాగానే చూసిన నిద్ర కరువైన ముఖం, ఎర్రబడ్డ కళ్ళు చాలు తెలిసి పోయింది

మాట్లాడటం కూడా తగ్గించేసింది

ఓ పది రోజులు–

నాకు రోజులు మహాభయంకరంగా గడుస్తున్నట్లు అనిపిస్తోంది

ఆ తరువాత మళ్ళీ మామూలుగానే మాట్లాడేది-

ఎప్పుడైనా, ఎవరైనా పెళ్ళి విషయంగానీ ఎత్తితే పవిత్రలో ఏదో మార్పు

పవిత్రకు వాళ్ళ వాళ్ళు ఏవో సంబంధాలు చూశారు కానీ - అన్నింటికీ తను అయిష్టతను వ్యక్తం చేసింది

పవిత్రా- నచ్చితే చేసుకోవచ్చుగా' అని చెప్పే ధైర్యం లేదు నాకు

కానీ -




నాకొక్కటే కోరిక

పవిత్ర నవ్వుతూ కనిపించాలి

నిజమే - పవిత్ర వచ్చిన సంబంధాలన్నింటినీ తిరగ్గొడితే రేపు పెళ్ళి కావడం కష్టమే

సమాజంలో ఆడపిల్లలకి ఆ సమస్య ఎప్పుడూ వుంది అదీగాక వేలెత్తి చూపించేది స్త్రీనే

ఈ మూర్ఖ సమాజం మారదు కథలల్లుతుంది అందుకే పవిత్ర జీవితంలో స్థిరపడాలి

అటువంటి సమయాల్లో ఇండైరెక్ట్‌గా నన్ను చాలా మాటలంది 'మగాళ్ళంతా మోసగాళ్ళని'- 'మాటలతో గొంతులు కోస్తారని', 'ఆడవాళ్ళ మనసును అర్థం చేసుకోలేరని'

కానీ -

అన్నింటికీ మౌనంగా వుండి పోయాను

నేను సాహసించి పవిత్రను చేసుకున్నా తనని సుఖపెట్టలేను అమ్మా నాన్నలను దూరం చేసుకో-లేను నా తోబుట్టువులను బాధపెట్టలేను మనసిచ్చిన పవిత్రను మర్చిపోలేను ఏ విషయం ఆలోచించినా మనసు పిండేస్తున్నట్లే వుంది

నేను ఈ హైదరాబాదులో వున్నంత కాలం పరిస్థితుల్లో మార్పు రాదు పవిత్ర పెళ్ళి చేసుకోదు నాతో మొదట్లో బాగా మాట్లాడనూ లేదు

కలసిన హృదయాల మధ్య 'మౌనం' ఎంత భయంకరంగా వుంటుందో అనుభవించాను

# నాకు నీ నవ్వే కావాలి

మొట్ట మొదటి సారిగా "ప్రేమించిన వ్యక్తిని పెళ్ళాడటం స్త్రీ పురుషులలో ఎవరికి సాధ్యం కాదు" అన్న ఓ మహానుభావుడి మాటలు గుర్తొచ్చాయి.

అందుకే–

కష్టమైనా, గుండెకోతైనా చెప్పాపెట్టకుండా బెంగళూరులో ఖాళీ వుందని తెలిసి ట్రాన్స్‌ఫర్‌కి అప్లై చేశాను

నెల రోజుల్లో ఆర్డర్స్ వచ్చాయి

విడిపోయిన రోజున ఇద్దరం వెక్కి వెక్కి ఏడ్చాం

'ఒకటే కండిషను' అంది

"ఏమిటి' అడిగాను

"నువ్వు నాకు ఉత్తరాలు వ్రాయద్దు. అసలు నీ గురించే నాకు తెలియకూడదు నువ్వు పెళ్ళి చేసుకున్నా దయచేసి నాకు శుభలేఖ కూడా పంపద్దు . నీ ప్రక్కన మరో స్త్రీని ఊహించలేని పిచ్చి మనసు నాది కనీసం ఇదైనా చేయగలవనుకుంటాను

"కనీసం ఇదైనా చేయగల వనుకుంటాను" – మరో సారి మనసులో అనుకున్నాను.

ప్రారంభించటం ఆలస్యమైనా స్పీకర్ లోంచి బాలమురళి గారి తత్వాలు వినిపిస్తున్నాయి సన్నగా.

పవిత్ర నన్ను చూసింది –

నేను నాలు గడుగులు వేసేశాను ఆమె వైపు అప్రయత్నంగా.

'బావున్నావా" పొడిగా అడిగింది.

"నువ్వు బావున్నావా"

'ఆఁ కులాసాయే'

"చాలా మారిపోయావు"

"నువ్వు మాత్రం అలాగే వున్నావు. ఏమిటా గడ్డం అదీను ... మొక్కా" నవ్వింది. ఆ నవ్వులో మళ్ళీ అవే సరిగమలు

"నువ్వు ఇక్కడుంటున్నట్టు సీతారామ్ గారు చెప్పారు'.

"సీతారామ్ గారు ఇంకా ఏం చెప్పారు"

'ఎక్కడా మాట్లాడటానికి ఖాళీ – ఒక్కటే ఇక్కడే వుంటే ఇలా వచ్చాం ఎలాగైనా మరో మాసంలో ఇక్కడికే కదా ట్రాన్స్‌ఫర్ మీద రావల్సింది".. అంది

కాసేపటికి–

"ఇంతకీ మీ ఆవిడను చూపించలేదు ... పిల్లలెందరు"

'ఇంకాలేదు.. మొన్ననే పుట్టింటికెళ్ళతా"

కల్చరల్ ప్రోగ్రాం అవుతుండగానే లేచి నిలబడింది వాచీ చూసుకుని– 'సరే వస్తామింక. చివరిదాకా వుండే టైమ్ లేదు" అంది పవిత్ర – నలుగురితో బాటు నాతోనూ

నవ్వుతూ నడిచింది–

ఆమెతో బాటు అతనూ

పవిత్రను అలా చూడగలుగుతానని ఊహించ లేదు ఆమె పెదవులపై మెరిసే ఆ నవ్వు చాలు ఇంక తృప్తిగా కన్ను మూసేసినా ఫరవాలేదు నేను–

పెళ్ళి కాలేదనే నిజం చెబితే ఎక్కడ గతంలోకి వెడుతుందో, బాధ పడుతుందో అని చిన్న అబద్ధం.

'నా ప్రక్కన మరో స్త్రీని ఊహించలేను' – తనో






పవిత్రను మానసికంగా అపవిత్రం చేసినందుకే నేమో ఆమెకు కక్ష.

అనుక్షణం కుమిలి కుమిలి ఏడ్చాను.

నాలాంటి పిరికి వాళ్ళకు ప్రేమ పనికి రాదని పించింది.

రైల్వే స్టేషనుకు కూడా పవిత్ర రాలేదు.

* * * * *

అయిదారేళ్ళు గడిచి పోయాయి

నాకు ఓ రెండు చోట్లకు ట్రాన్స్‌ఫర్లయ్యాయి. ఒక ప్రమోషన్ కూడా వచ్చింది. పవిత్రకు ఆ విషయం తెలియజేద్దామనుకుని కాగితం తీసి, వ్రాసి పోస్ట్ చేయకుండా నా డైరీలో వుంచేసుకున్నాను. డైరీలో పవిత్ర ప్రక్కన అలాంటి ఉత్తరాలెన్నో.. ..

ఒక రోజున ఆఫీసులో ఎవరిద్వారానో తెలిసింది – పవిత్రకు బ్రాంచ్ మేనేజర్ నరసింహారావుతో పెళ్ళయిందని ఆమె త్వరలో భర్తతో కలకత్తా రాబోతోందని.

* * * * *

చీఫ్ గెస్ట్ ఇంకా రాలేదని ప్రోగ్రామ్ హడావిడి. ఎక్కడా రెండు నిముషాలు నిలబడనివ్వటం లేదాయన ఓ అన్నట్టు పరిచయం చేయలేదు కదూ..... ' అంటూ వెనకాల ఎవరితోనో మాట్లాడుతున్న వాళ్ళాయన్ని పరిచయం చేసింది

'ఒక్కర్తే పాప..... వాళ్ళ నాయనమ్మ దగ్గరొదిలేసొచ్చాను" అంది నవ్వుతూ.

ఆ నవ్వే నేను కోరుకున్నది నా జీవితం గురించి నేనేం బాధపడలేదు. నా కారణంగా తను నష్టపోకూడదు. నేను చేసిన నిలబెట్టుకోలేని ప్రమాణం మూలంగా తన జీవితం మోడు కాకూడదని ఆశించాను .

'అవును వుంటున్నది ఆఫీసుకు దగ్గరేనా"

"దగ్గరే"

'ఏమిటి ఇంటికి పిలిచి భోజనాల ఏర్పాట్లు ఏం లేవా"

"రావచ్చు ... వస్తే నా చేతి వంట తినాల్సి వస్తుంది మరి. . ఆవిడ పుట్టింటి కెళ్ళింది".

"వద్దులే శ్రావణ్ మళ్ళీ నైట్ ట్రైన్ కే బయలుదేరి పోతున్నాం నిన్న బావగారమ్మాయి మారేజ్ ఒకటి

సారి అన్న మాట గుర్తొచ్చింది.

–ఆ పరిస్థితుల్లో ఆమె ఒంటరిది ఇప్పుడు తనకి ఒక సర్కిల్ ఏర్పడింది నాగురించి ఆలోచించే తీరిక కూడా లేక పోయి వుండచ్చు

గతం మధురమైనదైతే త్రవ్వినా ఫరవాలేదు. చేదైతే గుర్తుకు రాకపోవడమే మంచిది చేదు అనుభవాలను మరచి పోవడానికే ఆ దేవుడు మరపు అనేది ఇచ్చాడు. కానీ కొందరు నాలాంటి దురదృష్టవంతులకి అది కూడా వుండదు

* * * * *

ఆ రోజే మా డైరక్టర్ గారిని కలిశాను.

నేనంటే ఆయనకెంతో గౌరవం. . నా సిన్సియారిటీ ఆయనకు బాగా తెలుసు

నన్ను వైజాగ్‌లో ప్రారంభించే క్రొత్త బ్రాంచ్‌లో వేయమని రిప్రజెంటేషన్ ఇచ్చాను. రికమండ్ చేయమన్నాను.

పవిత్ర మరో వారంలో వస్తుందన. - వైజాగ్ లో రిపోర్ట్ చేయమని టైపయిన ఆర్డర్స్ నా చేతికందాయి ☐